09ATP02_09ATP02.qxd 02-09-2025 PM 11:43 Page 1



## ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



వైయస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైసిపి నాయకులు

**గుమ్మఘట్ట సెప్టెంబర్ 02 ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా మంగళవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16, వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, మండల కేంద్రంలో మండల కన్వీనర్ గౌని లక్ష్మి కాంతరెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైయస్సార్ అమర్ రహే అంటూ నినాదాలు చేస్తూ అభిమాన నాయకున్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అహర్నిశలు కృషి చేశారని రైతులకు ఉచిత విద్యుత్ అందించడంతోపాటు ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించి పేదల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. అలాంటి గొప్ప మహనీయుడు మన మధ్య లేకున్నా ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ నడుంబిగించి ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గౌని లక్ష్మి కాంతరెడ్డి మండల అనుబంధం విభాగం అధ్యక్షులు వైసిపి నాయకులు వైయస్సార్ అభిమానులు పాటు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

## ఘనంగా ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న జనసేన నాయకులు

**లేపాక్షి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన లేపాక్షిలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను జనసేన నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హిందూపురం జనసేన ఇన్‌చార్జ్ ఆకుల ఉమేష్, మండల కన్వీనర్ బాలాజీగౌడ్, మండల నాయకులు లోకేష్‌లు కేక్ కట్ చేసి మిఠాయిలు అందరికీ పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ రాజ నీతిజ్ఞుడు అన్నారు. కేవలం సినిమాలకే పరిమితం కాకుండా ప్రజాసేవకు రాజకీయాల్లోకి రావడం జరిగిందన్నారు. ప్రజల కష్ట సుఖాలను తెలుసుకుంటూ వారి అభివృద్ధికి కృషి చేస్తున్న మహనీయుడు పవన్‌కళ్యాణ్ అని కొనియాడారు. అనంతరం లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు పాలు, బ్రెడ్లు, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పట్టణ అధ్యక్షులు కొల్లకుంట శేఖర్, ప్రభుదాస్, విజయ్, లేపాక్షి మండల నాయకులు నరేష్‌బాబు, మల్లికార్జున, నరేష్, నటరాజ్, సురేష్, సురేష్‌బాబు, చంద్ర, హనుమంతు, శివ, రవి, పవన్, విజయ్, చరణ్, తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ

**రామగిరి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



పింఛన్‌ను అందిస్తున్న దృశ్యం

మండలంలోని గంగంపల్లి గ్రామంలో కొత్తగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా పింఛన్‌లను మంగళవారం టిడిపి నాయకులు పంపిణీ చేశారు. దూదేకుల ఖలీల్ భార్య పక్కీరమ్మ అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఆమెకు దయాలసిస్ కోసం నెలకు రూ.10వేలు పింఛన్ మంజూరు చేశారు. ఈ పింఛన్‌ను టిడిపి సీనియర్‌నాయకులు రామ్మూర్తినాయుడు పంచాయితీ కార్యదర్శి రామోజీ, టిడిపి నాయకులు ముత్యాలప్ప, బోయ కుమార్, కురుబ మహేష్‌లు పంపిణీ చేశారు.

## లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఇంచార్జ్ ఈవోగా జిల్లా ఏసీ సి.ఎన్.తిరుమలరెడ్డి

**ఉరవకొండ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఇంచార్జ్ కార్యనిర్వహణ అధికారిగా దేవాదాయ ధర్మాదాయశాఖ జిల్లా సహాయ కమీషనర్ సి.ఎన్.తిరుమలరెడ్డికు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇక్కడ ఆలయ కార్యనిర్వహణ అధికారిగా పనిచేస్తున్న సాకే రమేష్‌బాబు వివిధ కారణాలతో ఇటీవల దీర్ఘకాలిక సెలవు పెట్టిన క్రమంలో దేవాదాయశాఖ కమీషనర్ ఈ మేరకు ఉత్తర్వులు వెలువరించారు. కాగా కర్నూల్‌లోని డిప్యూటీ కమీషనర్ (జోనల్ కార్యాలయం) కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న సి.ఎన్.తిరుమలరెడ్డి ప్రస్తుతం అనంతపురం జిల్లా సహాయ కమీషనర్‌గా ప్రస్తుతం అదనపు బాధ్యతలు నిర్వహిస్తుండగా ఆయనకే పెన్నహోబిళం లక్ష్మీనరసింహస్వామి ఆలయంతోపాటు కూడేరు మండల కేంద్రంలోని జోడు లింగాలు సంగమేశ్వరస్వామి ఆలయానికి కూడా కార్యనిర్వహణ అధికారిగా అదనపు బాధ్యతలను అప్పగించడం విశేషంగా చెప్పాలి. ఇంచార్జ్‌గా నియమించడంతో సి.ఎన్.తిరుమలరెడ్డి మంగళవారం పెన్నహోబిళం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో హుండీలను పరిశీలించారు. హుండీలు ఇంకనూ నిండకపోవడంతో 3వ తేదీన జరుగాల్సిన హుండీల లెక్కింపును వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

**బుక్కపట్నం, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన మొక్క పట్టణంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ, పేద ప్రజల గుండెచప్పుడు, సంక్షేమాభివృద్ధికి చిరునామా, దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బుక్కపట్నం మండల కన్వీనర్ కేశవ, జడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డి , స్టేట్ జనరల్ సెక్రెటరీ సుధాకర్ రెడ్డి వైస్ ఎంపీపీ పతంజలి, మండల ప్రధాన కార్యదర్శి పూలకుంట్ల నాగభూషణం, బుక్కపట్నం సర్పంచ్ నాగలక్ష్మి బుక్కపట్నం మండల మహిళా అధ్యక్షురాలు పుష్ప మండల ఉపాధ్యక్షుడు రంగారెడ్డి, మండల మైనార్టీ నాయకుడు మహమ్మద్ రఫీ, ఆవటాల రమణారెడ్డి జానకంపల్లి అమర్నాథ్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ రఘురాం, సిద్దాపురం నేలకోటప్ప గుణశేఖర్ రెడ్డి సిద్దాపురం, ఎంపీటీసీ చెన్నుడు రామ్ లింగారెడ్డి ఎక్స్ విండో ప్రెసిడెంట్, మాజీ డీలర్ రాజారెడ్డి బుచ్చయ్య గారి పల్లి సర్పంచ్ కేశప్ప, మండల కార్యదర్శి లక్ష్మీ నాయక్ ,సిద్ధరాంపురం సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, జిల్లా సమైక్య కార్యదర్శి సమీక్ష , సీనియర్ నాయకులు రంగారెడ్డి యాదాలంక పల్లి సర్పంచ్ విజయ రెడ్డి ప్రధాన కార్యదర్శి గోపి స్వామి అగ్రహారం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నీలూరు ఈశ్వర్, చిట్టా నారాయణస్వామి, ఎల్ఐసి జగన్మోహన్ రెడ్డి , కురువ సురేష్ , మజ్జిగ రాము, గోపాల్, బుక్కపట్నం బాబావాలి శిక్షావలి మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది.

## సంక్షేమ పథకాల రూపకర్త ప్రజల మనిషి వైఎస్ఆర్

- మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డి



వైయస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

**కనేకల్లు సెప్టెంబర్ 02 ప్రభాతవార్త**

దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మన మధ్య లేకపోయినా ప్రజల గుండెల్లో నేటికీ బ్రతికే ఉన్నాడని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి అన్నారు. దివంగత రాజశేఖరరెడ్డి16వ. వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కనేకల్ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. జోహార్ వైయస్ఆర్ జోహార్ వైయస్ఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ పాటిలు బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల గుండె చప్పుడలను పాదయాత్ర చేసి స్వయంగా తెలుసుకుని ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రంలోనే కాక దేశములోనే అత్యంత పేద ప్రజలకు ఉపయోగపడే పథకాలను ప్రవేశపెట్టారు. ఆనాడు ప్రవేశపెట్టిన పథకాలు ఏవైతే ఉన్నాయో ఆరోగ్యశ్రీ పథకం అయితే నేమి 108 అయితేనేమి ఫీజు రియంబర్స్మెంట్ అయితేనేమి అరుణ మాఫీ అయితేనేమి ప్రజల గుండెల్లో ఎంతగానో స్మరింప చేస్తున్నా ఈ నేటికీ అన్నారు. ఆయన ఆశయాలతో అడుగుజాడలతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని స్థాపించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరూ కార్యకర్తలు ప్రజలు అందరూ సైనికులుగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆలేరి రాజగోపాల్ రెడ్డి మారంపల్లి మారెన్న ఆది సద్గురు చంద్రశేఖర్ రెడ్డి రచ్చు మర్రి హల్లి నాగరాజు నాగిరెడ్డి ఉషారాణి పద్మావతి కేశవరెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**బుక్కపట్నం, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త**



కేకును కట్ చేస్తున్న జనసేన పార్టీ నాయకులు, అభిమానులు

మండల కేంద్రమైన బుక్కపట్నంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ప్రముఖ నటుడు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జనసేన పార్టీ నాయకులు, ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు బుక్కపట్నంలోని తేరు కూడలి నందు పవన్ కళ్యాణ్ జన్మదిన కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ చేసిన సేవా కార్యక్రమాలు రాష్ట్రానికి చేస్తున్న మంచి పనులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పత్తి చంద్రశేఖర్, దాసరి శ్రీనివాసులు, దేవిశెట్టి సంజీవ రాయుడు, శివప్రసాద్, నాగభూషణ, గణేష్ , జంగం శ్రీనివాసులు, చంద్ర, ఎంకే నాగరాజు, నవీన్, రాజు, సోము, మల్లీ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## యుగ పురుషుడు వైయస్సార్



నివాళి అర్పిస్తున్న వైసిపి ఇన్చార్జి

**హిందూపురం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు వైసిపి ఇన్చార్జ్ దీపిక ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి. పరిగి బస్టాండ్ లోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు పాలు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పార్లమెంట్ పరిశీలకులు రమేష్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు బలరామిరెడ్డి, జబివుల్లా, మధుమతి రెడ్డి, శ్రీరాంరెడ్డి మొదలగు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 41 మందికి రూ. 35 లక్షలు సిఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

**హిందూపురం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ కృషితో నియోజకవర్గంలో అనారోగ్య బాధితులు 41 మందికి రూ. 35 లక్షల చెక్కులను ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర బాబు మంగళవారం పంపిణీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్ప, మున్సిపల్ చైర్మన్ రమేష్, ఎమ్మెల్యే పి ఏ బాలాజీ, పట్టణ అధ్యక్షులు వెంకటేష్, చిలమత్తూరు, లేపాక్షి మండల కన్వీనర్లు శ్రీనివాసులు, అభి, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ చంద్రమోహన్ యాదవ్, కౌన్సిలర్ రాఘవేంద్ర, నాయకులు జయప్ప, నందీష్, గౌరీ శంకర్, అశ్వతప్ప, ఆదినారాయణ, సింగల్ విండో అధ్యక్షురాలు చెన్నమ్మ, ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## వై ఎస్ ఆర్ కు ఘనానివాళి

**బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 2. ప్రభాతవార్త**

బ్రహ్మ సముద్రం మండల కేంద్రం నందు స్వర్గీయ వై ఎస్ రాజశేఖరరెడ్డి 16వర్ధంతి సందర్భంగా బ్రహ్మ సముద్రం మండల కేంద్రం నందు వై ఎస్ ఆర్ పార్టీ సభ్యులు ఘన నివాళి అర్పించారు.వైసిపి మండల నాయకులు ఎంపిపి కంభం చంద్రశేఖర్ రెడ్డి. కన్వీనర్ పాల బండ్ల చంద్ర శేఖర్ సీనియర్ నాయకుడు గంగాధర్ మరియు పలువురు సర్పంచులు.ఎంపి టి సి లు నాయకులు కార్యకర్తలు పాల్గొని బస్టాండ్ కూడలి వద్ద గల వై ఎస్ ఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు.రాజశేఖర్ రెడ్డి అమర్ హై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ వై ఎస్ ఆర్ ప్రజల హృదయాలలో నిలచిపోయాడని విద్య.వైద్యం తదితర రంగాలకు ఎనలేని కృషిచేసి ప్రజల గుండెల్లో స్థిరంగా నిలచిపోయాడని కొనియాడారు.

## మాత శిశు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి




సమావేశంలో మాట్లాడుతున్న డిఎంహెచ్ఓ భ్రమరాంబ దేవి

వజ్రకరూరు సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

మాతా శిశు ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్య సిబ్బందికి డిఎంహెచ్ఓ భ్రమరాంబ దేవి సూచించారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ముందుగా వార్డులన్నీ కలియ తిరిగి పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సమావేశం అయ్యారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను ప్రజలకు వివరించాలన్నారు. గర్భిణీలను పర్యవేక్షిస్తూ వారికి అవసరమైన సూచనలు, సలహాలను ఇవ్వాలన్నారు. వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆశ వర్కర్లు గడపగడపకు వెళ్లి ప్రజల ఆరోగ్య స్థితిగతులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## రాజన్న.. నీ జ్ఞాపకాలను మరువలేమన్నా

- గోరంట్లలో 16వ వైయస్సార్ వర్ధంతి వేడుకలు.....



జయంతి వేడుకల్లో పాల్గొన్న మండల వైసీపీ నాయకులు.

**గోరంట్ల సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రజల గుండెల్లో గూడు కట్టుకొని చిరకాలం నీ నామ స్మరణ చేసుకునే విధంగా స్థానం సంపాదించుకొని నువ్వు నింగికి ఎగిరి 16 సంవత్సరాలు అయినప్పటికీ నీ జ్ఞాపకాలను మేము ఎప్పటికీ మరువలేము అంటూ గోరంట్ల మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైయస్సార్ వర్ధంతి వేడుకల్లో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ వెంకటేష్ పట్టణ కన్వీనర్ మేదర శంకర లతోపాటు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నార్సింపల్లి రఘురామిరెడ్డి, మాజీ సర్పంచ్ పెయ్యాల శివారెడ్డి, బాలనగర్ పల్లి పోతుల రామకృష్ణారెడ్డి, మాజీ స్టేట్ డైరెక్టర్ పాలసముద్రం ఫక్రుద్దీన్, మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ రాజారెడ్డి, మాజీ జెడ్పిటిసి ఆర్ వెంకట్ రెడ్డి, వార్డ్ మెంబర్ భాను ప్రకాష్, గోరంట్ల ఎంపీటీసీ సోమశేఖర్ తదితరుల నేతృతంలో ఈ వేడుకల నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ సమీపంలోని గుమ్మయ్య గారి పల్లి 4 రోడ్ల కూడలిలో గల వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వైయస్సార్ అమర్ హై అంటూ నినాదాలు చేశారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నాయకులు మాట్లాడుతూ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో దేశానికి ఆదర్శవంతమైన అనేక సంక్షేమ పథకాలను పేద ప్రజల కోసం ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో దేవుడిలా నిలిచాడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాసులు, భక్తర్, లక్ష్మీనారాయణ, శిరగం వాండ్ల పల్లి శివ,బాబావలి, హేమ సుందర్ రెడ్డి, మురళి,ఖాన్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు



పెన్నహోబిళం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు చేయిస్తున్న జనసేన పార్టీ నాయకులు

**ఉరవకొండ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

ప్రముఖ సినీ హీరో, జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను జనసేన పార్టీ నాయకులు మంగళవారం ఉరవకొండ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పవన్‌కళ్యాణ్ పేరుతో అర్చనలు, ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ ఆయురారోగ్యాలతో ఉంటూ ఉన్నత శిఖరాలను అదిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, సీనియర్ నాయకులు బోయ దేవేంద్ర, భార్గవ్, మల్లికార్జున, బండారు అశోక్, బైనే వన్నూరుస్వామి, భోగేష్, రమణ, పరుశురాం, అనీల్, కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ఆర్ వర్ధంతి వేడుకలు



వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైసిపి నాయకులు

**తాడిమర్రి సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త)**

మండల వ్యాప్తంగా మంగళవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16, వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, మండల కేంద్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైయస్సార్ అమర్ రహే అంటూ నినాదాలు చేస్తూ అభిమాన నాయకున్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అహర్నిశలు కృషి చేశారని రైతులకు ఉచిత విద్యుత్ అందించడంతోపాటు ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించి పేదల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. అలాంటి గొప్ప మహనీయుడు మన మధ్య లేకున్నా ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ నడుంబిగించి ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పోరాల్ల సావిత్రి విజయభాస్కర్ రెడ్డి, మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజనేయులు, ఆల్లె సాయినాథ్ రెడ్డి, ధర్మవరం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కుంటాల పుల్లయ్య, రామాపురం ఈశ్వర్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ బాబా ఫక్రుద్దీన్, చింతకాయల రెడ్డప్ప, విశ్వనాథ్, గురు ప్రసాద్, తో పాటు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

## మిలాద్ ఉన్ నబి ర్యాలీ ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి: డిఎస్‌పి శ్రీనివాస్



పీస్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి శ్రీనివాస్

**గుంతకల్లు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

ఈ నెల 5వతేదీ మిలాద్ ఉన్ నబి పండుగ ర్యాలీ ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని డిఎస్‌పి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో ముస్లిం మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీకగా పండుగ సాగాలని కోరారు. ర్యాలీలో ట్రాఫిక్ నియమాలను పాటించి, చిన్న పిల్లల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ప్రధానంగా మోటార్ సైకిళ్లకు సైలెన్సర్లు తీసి అధిక శబ్దం వచ్చేలా నడపరాదని డిఎస్‌పి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్, టూ టౌన్, రూరల్ సిఐలు బి.మనోహర్, ఏపి మస్తాన్, ప్రవీణ్‌కుమార్, ఎస్ఐలు కొండయ్య, రాఘవేంద్రప్ప, పిఎస్ఐ గాయత్రి, ప్రభుత్వ ఖాజీలు రజాక్‌సాబ్, సత్తార్‌సాబ్, అంజుమాన్ కమిటీ చైర్మన్ జాఫర్, మతపెద్దలు పాల్గొన్నారు.

## వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల ఆరాధ్య దైవం

-16వ వర్ధంతి వేడుకలో వక్తలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి

**గుంతకల్లు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల ఆరాధ్య దైవమని వక్తలు పేర్కొన్నారు. మంగళవారం వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో ఆయన 16వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి క్యాంప్ కార్యాలయం నుండి వైసిపి శ్రేణులు పెద్దఎత్తున ర్యాలీగా బయలుదేరి పాత బస్టాండ్ లోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నబాబులు మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఎందరో అభాగ్యులకు ప్రాణం పోసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు తరాలు మారినా ప్రజలకు గుర్తుండిపోతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జింకల రామాంజనేయులు, పట్టణ, మండల కన్వీనర్లు ఖలీల్, రాము, కౌన్సిలర్లు సుమో బాష, నీలావతి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకులు ధర్నా చేయడం హాస్యాస్పదం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, నాయకులు

**గుంతకల్లు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

పట్టణంలోని మార్కెట్ యార్డులో రైతు భరోసా కేంద్రానికి ఏర్పాటు చేసిన దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి పేరును తొలగించడంపై వైసిపి నాయకులు ధర్నా చేయడం హాస్యాస్పదంగా ఉందని మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామప్ప, చైర్ పర్సన్ భర్త మాతృనాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాగసముద్రం శ్రీదేవి, కొంగనపల్లి వీర, ప్రసాద్‌లు అన్నారు. మంగళవారం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వైకాపా ప్రభుత్వ హయాంలో కసాపురం రోడ్డులోని అయ్యప్ప వనం పేరును, ఎన్టీఆర్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును తొలగించడం మర్చిపోయారా అన్నారు. కానీ తాము కమిటీ తీర్మానం గానీ, ఉన్నతాధికారుల అనుమతులు గాని లేనందువల్లే పేరు తొలగించడం జరిగిందని పేర్కొన్నారు. ఇవన్నీ మర్చిపోయి వైకాపా నేతలు ధర్నాలు చేయడం సిగ్గుచేటన్నారు. ఇలాంటివి మానుకొని ప్రజలకు మంచి జరిగే సూచనలు సలహాలు కూటమి ప్రభుత్వానికి ఇవ్వాలని వారు కోరారు.

## మున్సిపల్ కార్యాలయ ఆవరణంలోకి మురుగునీరు

- చోద్యం చూస్తున్న అధికారులు



ప్రహరీ గోడకు రంధ్రం చేసిన దృశ్యం, కార్యాలయ ఆవరణంలోకి ప్రవహించిన మురుగునీరు

**గుంతకల్లు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

మున్సిపల్ కార్యాలయ ఆవరణంలోకి మురుగునీరు వస్తున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు. కార్యాలయ ముఖద్వారం పక్కన వున్న ప్రహరీ గోడకు తోపుడు బండ్ల వ్యాపారులు రంధ్రం చేశారు. దీంతో వర్షాలు పడితే మురుగునీరు నేరుగా కార్యాలయ ఆవరణంలోకి ప్రవహిస్తోంది. దీంతో ఆ ప్రాంతంలో వాహనాలు పార్కింగ్ చేయడానికి ఇబ్బందిగా మారింది. అంతేకాకుండా రంధ్రం పక్కన చెత్తను అలాగే వదిలేశారు. అధికారులకు ఈ దృశ్యం కనిపించకపోవడం ఏంటని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు



దివంగత వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

**అగళి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలనుల ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా బస్టాండ్ ప్రాంతంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ శ్రీనివాస్, వైఎస్ఆర్‌సిపి నాయకులు సర్పంచులు మంజుళ నటరాజ్, మహేంద్ర, రామకృష్ణప్ప, మారెన్న, సర్పంచు ముద్దరాజు, జయరామప్ప, ఎంపిటిసి సతీష్, భోజన్న, పాళ్యం శివన్న, నాగరాజు, తిమ్మరాయప్ప, ఈరన్న, వెంకటస్వామిలు పాల్గొన్నారు.

06ATP02_06ATP02.qxd 02-09-2025 PM 11:23 Page 1



## చైతన్య రథసారది, పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన నందమూరి హరికృష్ణ

- సినీ, రాజకీయాల్లో రాణించిన పవన్ కళ్యాణ్ ఒక సంచలనం.

కళ్యాణదుర్గంఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



జన్మదిన కేకులు కట్ చేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

నందమూరి తారక రామారావు చైతన్య రథసారథి, తొలిసారి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకు రావడంలో తాను సైతం అంటూ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన నందమూరి హరికృష్ణ చిరస్మరణీయుడని, అలాగే శ్రీరంగంలోని కాకుండా రాజకీయ రంగంలో రాణించి ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీకి జనసైనికుడుగా వెన్నుదన్నుగా నిలిచి ప్రజలకు సేవలు అందిస్తున్న పవన్ కళ్యాణ్ కీర్తి అజరామరమని కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కొనియాడారు. కీర్తిశేషులు నందమూరి హరికృష్ణ 69వ జన్మదిన వేడుకల సందర్భంగా కేకులు కట్ చేసి టిడిపి నాయకులు కార్యకర్తలతో వేడుకలు జరుపుకున్నారు. అలాగే పవన్ కళ్యాణ్ 54వ జన్మదిన వేడుకలను జనసైనికులు వీర మహిళలతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని వ్యవస్థీకరించిన నందమూరి తారక రామారావు ఆశయాలకు అనుగుణంగా చంద్రబాబు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతోందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉన్న జనసేన అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, చంద్రబాబుకు తోడుగా నిలిచి రాష్ట్ర అభివృద్ధిలో విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. సమాజమే దేవాలయంగా, పేద ప్రజలే దేవుళ్ళుగా భావించిన నందమూరి తారక రామారావు స్ఫూర్తితో కళ్యాణదుర్గం నియోజకవర్గం సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోళ్ళ వెంకటేశులు బిక్కి రామలక్ష్మి గోవిందప్ప, బోయ లక్ష్మీదేవి, జన సైనికులు రాజేష్, రూహుల్లా పాల్గొన్నారు.

## మారెమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు



మారమ్మ దేవత ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం మండలం పులి తిమ్మారెడ్డిపల్లి తాండాలో నిర్వహించిన మారెమ్మ జాతరలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేను గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మారెమ్మ దేవత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ గ్రామంలోని సేవాలాల్ మహారాజ్ కార్యకర్తలు ప్రత్యేకమైన గిరిజనుల సాంప్రదాయ పద్ధతుల్లో సన్మానించారు. అనంతరం గ్రామస్తులందరితో కలిసి విందు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం రూరల్ మండల కన్వీనర్ గోళ్ళ వెంకటేశులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధనుంజయ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం కళ్యాణ్ జన్మదిన వేడుకలు



డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

బెలుగుప్ప, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలోను పంచాయతీ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, అటవీశాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ, త్రాగునీరు శాఖ మంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు, జనసేనాని కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పవన్ కళ్యాణ్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకుంటూ, ప్రజలకు ఎంతో మేలుచేయాలని. పవన్ కళ్యాణ్ తీసుకున్న శాఖలలో ఆయన ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామాల అభివృద్ధి దిశగా అడుగులు వేయడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు శుభ పరిణామం అని జనసేన నాయకులు పవన్ కళ్యాణ్‌ను కొనియాడారు. ఈ జన్మదిన వేడుకలలో బెలుగుప్ప మండల జనసేన పార్టీ అధ్యక్షులు కాశంశెట్టి సుధీర్, పంచాయితీ కార్యదర్శి శివరంజిని, గ్రామ సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ భార్గవి, వెంకటనారాయణ, సర్వేయర్ వినోద్ కుమార్, హౌసింగ్ ఏఈ కుమారస్వామి, మహిళా పోలీస్ ఫక్రుని, కోమలమ్మ, ఏ.ఎన్.ఎమ్ నక్కలపల్లి స్కూల్ కమిటీ చైర్మెన్ కమ్మర శేఖర్, జనసైనికులు మహేష్,అభి, భువన తేజ్ నాయక్, గుండు నాయక్, ఆంజనేయులు, గోపాల్ నాయక్, గోవిందు,మహేష్, వన్నూరుస్వామి, చంద్రనాయక్,గణేష్, స్వచ్ఛ భారత్ శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌కు ఘన నివాళులు



నివాళులు అర్పిస్తున్న వైఎస్ఆర్‌సిపి మండల నాయకులు

బెలుగుప్ప, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో మంగళవారం ఉమ్మడి రాష్ట్రం, దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డికి మండల వైఎస్ఆర్‌సిపి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. బస్టాండ్‌లో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్ఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. మండల నాయకులు మాట్లాడుతూ.. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి రైతులు, ప్రజలు, విద్యార్థుల హృదయాల్లో నిలిచిపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శివలింగప్ప, రాష్ట్ర బిసి నాయకుడు శ్రీనివాసులు, సర్పంచు రామిరెడ్డి, గోవిందరెడ్డి, నరగన్న, ఎరిస్వామి, వెంకటేషులు, ప్రసాద్, తిప్పేస్వామి, పాతన్న, ఎరిస్వామి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మరవలేని మహానేత వైయస్సార్





వైయస్సార్ వర్ధంతి సందర్భంగా మాట్లాడుతున్న ఎస్టీ సెల్ కార్యదర్శి, ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు పంపిణీ చేస్తున్న వైకాపా నాయకులు

డి.హిరేహాళ్ సెప్టెంబరు 2 ప్రభాతవార్త

జననేత ప్రజల హృదయాల్లో శిరస్థాయిగా నిలిచిపోయిన మరవలేని మహానేత దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వైకాపా రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి భోజరాజునాయక్ పేర్కొన్నారు. మంగళవారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలో ఆయన రాయదుర్గం నియోజకవర్గ వైకాపా బీసీ సెల్ అధ్యక్షుడు తొండ వెంకటేశులు, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, సర్పంచ్ సుదర్శన్ రెడ్డి లతో కలిసి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం ఆయన చేసిన సేవలు, చూపిన మార్గం చరిత్రలో నిలిచిపోతాయని ఆయన చేసిన పాద యాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ రైతులకు సంక్షేమ పథకాలు అమలు పరుస్తూ నేనున్నానని పేద ప్రజల హృదయాల్లో భరోసానింపిన మహానాయకుడని ఆయన కొనియాడారు. ఆ మహానేత 16వ వర్ధంతి జరుపుకోవడం వైయస్సార్ పార్టీ నాయకులుగా మన ధర్మమని పేద ప్రజల కోసం ఆ మహానేత కన్న కలలను, ఆశయాలను నెరవేర్చనకు ప్రతి వైఎస్ఆర్ కార్యకర్తలు, నాయకులు సైనికుల పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పిలుపునిచ్చారు. వైకాపా శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారం కోసం అధికారులు దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు సూచించారు. అనంతరం వైకాపా నాయకులు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు చేరుకొని రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు బళ్లారి లింగయ్య, వైకాపా నాయకులు అంజిరెడ్డి, విజయ్ గౌడ్, ధర్మేంద్ర గౌడ్, జయరాంరెడ్డి, పూజారి రామన్న, ఎర్రిస్వామి, మలెప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ 16 వర్ధంతి వేడుకలు



వైయస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైసీపీ నాయకులు

కనగానపల్లి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

మంగళవారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వర్ధంతిని కనగానపల్లి, మామిళ్ళపల్లి, తగరకుంట, బద్దలాపురం తో పాటు మండల వ్యాప్తంగా వైసీపీ నాయకులు వైయస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ వైయస్సార్ ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్తు, రుణమాఫీ, ఫీజు రియంబర్స్మెంట్ ,జల యజ్ఞం లాంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన వ్యక్తిగా తెలుగు ప్రజలు ఉన్నంతవరకు వైయస్సార్ స్థానం అందరి మదిలో పదిలంగా ఉంటాడని వారు ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మారుతీ ప్రసాద్ వైసీపీ నాయకులు వలగొండ భాస్కర్, గంగుల సుధీర్ రెడ్డి, మామిళ్ళపల్లి అమర్నాథ్ రెడ్డి, కృష్ణారెడ్డి, బద్దలాపురం నారాయణరెడ్డి బి ఎన్ ఆర్, దాసరి ప్రభాకర్, నాగముని వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బడి రుణం తీర్చుకో




బహుమతులు అందిస్తున్న ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్

బెలుగుప్ప, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రతి నెలా మండల విద్యాధికారి మల్లారెడ్డి హాజరు పట్టికలో విద్యార్థులు 100 శాతం హాజరైన వారికి 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు 66 మందికి బహుమతులు అందజేశారు. అందులో భాగంగా ఆగస్టు నెలలో సెమిస్టర్ టెస్ట్ మార్కులు సాధించిన 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 32 మందికి బహుమతులు అందజేశారు. ప్రతి నెలా విద్యాధికారి మల్లారెడ్డి బడిరుణం తీర్చుకో కార్యక్రమంలో విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యూరియా వాడకం తగ్గించి భూమిని సారవంతం చేయండి




రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారులు

కనేకల్ సెప్టెంబర్ 02 ప్రభాతవార్త

కనేకల్ మండల పరిధిలోని యర్రగుంట గ్రామంలో మంగళవారం జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారులు నరసింహులు నరసింహులు రెహానా బేగం ఆధ్వర్యంలో సస్యరక్షణ ఎరువుల ఎలా వాడాలి అనేదానిపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు నరసింహులు రెహానా బేగం మాట్లాడుతూ రైతులకు శిక్షణ కార మొక్కలకు అవసరమైన పోషకాలలో ముఖ్యమైన అంటి నత్రజని ఈ నత్రజని పోషకం యూరియా రూపంలో చక్కగా రైతులకు అందుబాటులో ఉన్నదిఅన్నారు . ఎరువుల దృష్టిలో పెట్టుకొని అధిక మంది రైతులు యూరియాను అవసరానికి మించి యూరియాను వాడుతున్నారని తద్వారా నేలల్లో ఆమ్లత్వం పెరిగి నేల యొక్క భౌతిక రసాయనక లక్షణాలు క్షీణించి ఇతర పోషకాలు యొక్క లభ్యత మొక్కలలో తగ్గిపోతుందని అన్నారు .అంతేకాకుండా మొక్కలలో చీడపీడల సమస్య అధికం అవుతుందని రైతులకు తెలియజేశారు. రైతులు నత్రజని ఎరువులను సిఫారసు మేరకు మాత్రమే పంటలో వాడాలని మరియు యూరియా వాడకం తగ్గించడానికి రైతులు ముందుగా పచ్చిరొట్ట ఎరువులైన జీలుగా పిల్లి పెసలు జనుము వంటి వాటిని పంటకాలానికి ముందుగా వేసుకున్న పూతదశలో పొలంలో కలియ దునడం వలన నత్రజని పోషకము అధిక స్థాయిలో అందుబాటులోకి వస్తుందని అన్నారు. పంట కాలములో జీవనఎరువులు వాడకాన్ని రైతులకు అలవాటు చేసుకోవడం ద్వారా సుమారుగా 20 నుంచి 25 శాతం యూరియా వాడకాన్ని కానీ తగ్గించే దానికి అవకాశం ఉంటుందని, ముఖ్యంగా భూసార పరీక్ష ఫలితాలను అనుసరించి అవసరమైన మేరకు మాత్రమే సూచించిన పంటలలో సూచించిన మోతాదులో ఎరువులను వాడడం ద్వారా నేల ఆరోగ్యం కాపాడుకోవడం కాక తక్కువ ఖర్చుతో అధిక పంట ఉత్పత్తులను పొందే దానికి అవకాశాలు అధికంగా ఉన్నాయని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జగదీష్ మరియు రైతు సేవ కేంద్రం సిబ్బంది ఎర్రగుంట గ్రామ రైతులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ సిఎం వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు



వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

గుత్తి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

గుత్తి, గుత్తి ఆర్ఎస్ పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మంగళవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి వేడుకలను వైఎస్ఆర్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ పేదల పాలిట పెన్నిధిగా పలు సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వైఎస్ఆర్ కే దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు వరలక్ష్మీయాదవ్, పార్టీ కన్వీనర్లు మధుసూదన్‌రెడ్డి, గంగరాజు, మాజీ కన్వీనర్లు హుస్సేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి సివి రంగారెడ్డి, జిల్లా నాయకులు మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్‌కుమార్‌యాదవ్, గురుప్రసాద్‌యాదవ్, కోనా మురళీధర్‌రెడ్డి, కటిక అన్వర్, డిష్ అన్వర్, అబ్దుల్, రంగస్వామి, షఫీ, హేమలతారెడ్డి, శాంతిప్రియ, శ్రీదేవి, విశ్వనాథ్, వెల్డింగ్ రౌఫ్, మురళీఆచారి, కౌన్సిలర్లు వరదరాజులు, రమణ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## భూ వివాదం కారణంగా ఇరువర్గాల ఘర్షణ



దాడిలో ధ్వంసమైన వాహనం

గుత్తి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

మండలంలోని కొత్తపేట - తొండపాడు గ్రామాల మధ్యన వున్న ఓ తోట వ్యవహారంపై మంగళవారం ఇరు వర్గాలు పరస్పరం ఘర్షణలకు పాల్పడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దవడుగూరు మండలం కదిరిగుట్టపల్లి గ్రామానికి చెందిన రాజశేఖర్‌రెడ్డి అనే వ్యక్తికి ఆ ప్రాంతంలో దాదాపు 5 ఎకరాల వ్యవసాయ భూమి వుంది. అయితే అతడు సమీప బంధువు నాగభూషణంరెడ్డికి 2012లో 15 లక్షలకు తాకట్టు పెట్టాడు. విక్రయ రిజిస్ట్రేషన్ చేశాడు. ఈ వ్యవహారంపై గత కొన్ని సంవత్సరాలుగా గుత్తి కోర్టులో కేసు నడుస్తోంది. ఈ నేపథ్యంలో సదురు పొలంను కౌలుకు తీసుకున్న తొండపాడు టిడిపి నాయకుడు చిన్నరెడ్డియాదవ్, ఆదిశేఖర్‌రెడ్డి నడుమ గత మూడు రోజులుగా వివాదం జరుగుతోంది. అది కాస్త తీవ్రతరమై ఘర్షణకు దారితీసింది. తోట వద్ద ఇరువర్గాలు మారణాయుధాలతో పరస్పరం దాడులకు పాల్పడ్డారు. ఈ సంఘటనలో స్కార్పియో వాహనం ధ్వంసమైంది. విషయం తెలుసుకున్న పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ వ్యవహారంపై ఎస్ఐ సురేష్‌బాబును వివరణ కోరగా ఇరువర్గాలు పరస్పరం రాజీ అయ్యారని తెలిపారు.

## అనాథాశ్రమంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న దృశ్యం

గుత్తి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆ పార్టీ నాయకులు స్థానిక కొత్తూరు అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆ పార్టీ నాయకులు తొలుత ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వాసగిరి మణికంఠ, కన్వీనర్లు సురేష్ రాయల్, వెంకటేశ్వర్లు, రాము రాయల్, కార్యదర్శులు బోయగడ్డ బ్రహ్మయ్య, మిద్దె ఓబులేష్, నాయకులు అశ్వనాగప్ప, హేమలత, వంశీ, రంగా, రమేష్, బాష, రామకృష్ణ, హరి, లక్కీ, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంతో...ప్రాణదానం




నిర్వాహకున్ని సత్కరిస్తున్న దృశ్యం

గుత్తి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

నేటి యువత స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు వచ్చి ఇతరులకు ప్రాణదాతలు కావాలని మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా, ఇంటర్‌నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ అధ్యక్షుడు డాక్టర్ హెచ్ఎండి ముజాహిద్‌లు పిలుపునిచ్చారు. ఆ సంస్థ కార్యాలయాన్ని మంగళవారం అనంతపురం రోడ్డులో వారు ప్రారంభించారు. అనంతరం రెడ్ ప్లస్ సంస్థ వ్యవస్థాపకుడు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 50 మందికి పైగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సయ్యద్ షెక్షావలి, హైకోర్టు పిపి దీపక్ దయానంద్, రాయలసీమ సంస్థ అధ్యక్షుడు ఫయాజ్, మున్సిపాలిటీ మేనేజర్ రాంబాబు, నాయకులు గోపాల్, మాఫిర్, ఖాజా మైనుద్దీన్, చిరంజీవి, విద్యాధర, మునా, హనుమంతరెడ్డి, శంకర్, సమీర్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు




కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయురాలు శోభ

వజ్రకరూరు సెప్టెంబరు 2 ప్రభాతవార్త

సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులని ఎంఈఓ లు ఎర్రి స్వామి, తిమ్మప్పలు తెలిపారు. మండలంలోని గంజికుంట గ్రామంలోనిఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.పి శోభ మంగళవారం పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆమెను పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థులు సన్మానించి, అని సేవలను కొనియాడారు. వక్తలు ప్రసంగిస్తూ చట్టాలను రూపొందించే ప్రజాప్రతినిధుల నుండి కార్మికుల వరకు విద్యాబుద్ధులను నేర్పేది వారిని సక్రమమైన మార్గంలో నడిపించేది ఉపాధ్యాయ వృత్తి అని అన్నారు. గురువు లేనిదే సమాజం లేదని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంత ఉన్నతమైనది అని అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జయేంద్ర రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత, విశ్రాంత ఉపాధ్యాయుడు నాగేంద్రప్ప, ఉపాధ్యాయులు ఖాదర్ వలీ, ధనుంజయ, రామప్ప చౌదరి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కష్టాల్లో ఉన్నవారికి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుంది

-సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు

-18 మంది లబ్ధిదారులకు రూ.8.84 లక్షల సీఎంఆర్ఎఫ్ సాయం చెక్కులు పంపిణీ



సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో టీడీపీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు

ఉరవకొండ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

కష్టాల్లో ఉన్నవారికి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు అన్నారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని స్వగృహంలో మంగళవారం ఆయన ఉరవకొండ మండలానికి చెందిన 18 మంది లబ్ధిదారులకు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ సాయం 8,84,915 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను నిలువెత్తు రూపం దివంగత సీఎం వై.ఎస్.రాజశేఖరరెడ్డి

- మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి

- వర్ధంతి సందర్భంగా మాజీ సీఎం వైఎస్సార్ విగ్రహానికి ఘన నివాళి



దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తదితరులు

ఉరవకొండ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

సంక్షేమ పథకాలకు నిలువెత్తు రూపం దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి అని ఆయన భౌతికంగా లేకపోయినా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచిపోయారని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. దివంగత సీఎం వై.ఎస్.రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో ఆయన వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలిసి వై.ఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ దివంగత సీఎం వై.ఎస్.రాజశేఖరరెడ్డి తీసుకొచ్చిన ఆరోగ్యశ్రీ, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ లాంటి పథకాలు చారిత్రాత్మకం అన్నారు. ఎన్నికల్లో మాట ఇస్తే దానికి కట్టుబడి సంక్షేమ పథకాలను అమలు చేశారని అదే బాటలో ఆయన తనయుడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పాలన సాగించారన్నారు. నేటి పాలకులు మాట ఇచ్చి నమ్మించి మోసం చేయడంలో రికార్డులు సృష్టిస్తున్నారన్నారు. అంతే కాకుండా ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీను అణిచివేయాలని ప్రతిరోజూ కుట్రలు చేస్తూ వైఎస్సార్‌సీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. బంతిని నేలకేసి కొడితే ఎంత పైకి లేస్తుందో వైఎస్సార్‌సీపీ కూడా అంతేనని పార్టీను అంతం చేయాలన్నది వారి కలగానే మిగిలిపోతుందన్నారు. ప్రజల్లో వైఎస్సార్‌సీపీకు రోజు రోజుకూ ఆదరణ పెరుగుతోందని రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది వైఎస్సార్‌సీపీనే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎం.నరసింహులు, వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్, పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు రాయంపల్లి ఎర్రిస్వామిరెడ్డి, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్ బోయ సుశీలమ్మ, సర్పంచులు మీనుగ లలిత, వీరాంజినేయులు, శ్రీరాములు, సిద్దప్ప, మాజీ ఎంపీపీ ఏ.సి.ఎర్రిస్వామి, మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, పార్టీ నాయకులు ఎం.అశోక్‌కుమార్, సి.పి.వీరన్న, ఎం.బసవరాజు, కొడికి గోవిందు, బి.ఆసీఫ్, కమ్మటి రామాంజినేయులు, వేమన్న, మీరంబాషా, వడ్డే ఆంజినేయులు, మైనుద్దీన్, శర్మాస్, తన్వీర్, బెలగల్ షమ్మూ, ప్రకాష్, నాగరాజు, అంగదాల అంజి, డిష్ సురేష్, సతీష్, నాగప్ప, శివ, మునిస్వామి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ సారథి డాక్టర్ వైఎస్ఆర్



నివాళులర్పిస్తున్న వైఎస్ఆర్‌సిపి నాయకులు

వజ్రకరూరు సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

సంక్షేమ సారథి డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి అని ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వైయస్సార్ అమర్ హే అంటూ నినాదాలు చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ , రైతులకు ఉచిత కరెంటు, విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్, పేదలకు ఇల్లు వంటి సంక్షేమ పథకాలను అమలు చేసి పేద ప్రజల గుండెల్లో నిలిచి పోయాడన్నారు. భౌతికంగా ఆయన లేనప్పటికీ ఆయన అందించిన సంక్షేమ పథకాల రూపంలో ఎప్పటికీ బతికే ఉంటాడన్నారు. కార్యక్రమంలో సర్పంచులు సోమశేఖర్ రెడ్డి మోనాలిసా,జగదీష్, ఎంపిటిసి రామకృష్ణ, నాయకులు కె.పి రవికుమార్ రెడ్డి, డిష్ సురేష్, సుశీలమ్మ, రమేష్, వంశీ, రామకృష్ణ, రాకెట్ల బాబు, కిష్టన్న, సునీల్ , వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌కు నివాళులరించిన మండల కన్వీనర్

శెట్టూరు సెప్టెంబర్. 2. ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై యస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా శెట్టూరు మండల కేంద్రంలో మండల కన్వీనర్ యం.యస్. హనుమంత రాయుడు, ఎంపీపీ సోమనాథ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తుకు తెచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప జిల్లా అంగన్వాడీ విభాగం అధ్యక్షురాలు సంధ్యారాణి, జిల్లా వాలంటీర్ విభాగం ప్రధాన కార్యదర్శి హరినాథ్ రెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు చటాకుల రామాంజినేయులు, బూత్ కమిటీ అధ్యక్షులు బాబు రైతు విభాగం అధ్యక్షులు జీవన్ గోపాల్ రెడ్డి గ్రామ కమిటీ అధ్యక్షులు నాగేంద్ర ఉపాధ్యక్షులు గోపినాథ్ నాయకులు వీరాంజనేయులు వీరభద్ర లింగప్ప హరికృష్ణ కరియన్న రాజశేఖర్ రెడ్డి నాగేంద్ర రెడ్డి ఆనంద్ నాగరాజు బాబు మహమ్మద్ దొనపల్లి కిష్టప్ప మంజునాథ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

08ATP02_08ATP02.qxd 02-09-2025 PM 11:24 Page 1



# గొప్ప దార్శనికులు, మానవతావాది దివంగత సీయం వైఎస్సార్

**-వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు**

**-ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్ నుండి పట్టణంలో భారీ ప్రదర్శన**

**ఉరవకొండ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



దివంగత సీఎం వై.ఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

దివంగత మాజీ సీఎం వై.ఎస్.రాజశేఖరరెడ్డి గొప్ప దార్శనికులు, మానవతావాది అని వైఎస్సార్‌సీపీ నాయకులు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్ ఎం.వి.రమణయాదవ్, మాజీ ఎంపీపీ వి.రమణారెడ్డి, మాజీ ఎంపీపీ తిప్పయ్య, రేణిమాకులపల్లి, జరుట్ల రాంపురం సర్పంచులు బోయ రామాంజినేయులు, తిరుపాల్ యాదవ్, సీనియర్ నాయకులు నెరమెట్ల తిప్పారెడ్డి, మాజీ ఎంపీటీసీ బి.విజయ్‌కుమార్ అన్నారు. ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి, యువనేత వై.భీమరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం వైఎస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా వందలాది మంది వైఎస్సార్‌సీపీ శ్రేణులు స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహం నుండి పట్టణ ప్రధాన వీధుల గుండా జోహార్ వైఎస్సార్ అంటూ నినాదాలు చేసుకుంటూ భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం దివంగత వై.ఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్ తీసుకొచ్చిన ఆరోగ్యశ్రీ, 108, 104 వాహనాలు, ఫీజు రీయంబర్స్‌మెంట్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ లాంటి పథకాలతో ఆయన ప్రజల గుండెల్లో చిరస్మరణీయులన్నారన్నారు. ఆయన ఆశయాలను తనయుడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ముందుకు తీసుకెళ్లారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మీనుగ పెద్దన్న, చిన్నముష్టూరు ఎర్రిస్వామి, కోనాపురం హనుమంతు, హెచ్.బసవరాజు, అన్నలయ్య రఘు, భాస్కర్, పులివెందుల రమేష్, మోండి శ్రీకాంత్, పాల్తూరు మాలింగ, వెలిగొండ బుషప్ప, దేవేంద్ర, జగదీష్, రామన్న తదితరులు పాల్గొన్నారు.

# మరువలేని మహానేత డాక్టర్ వైయస్ఆర్

**- జడ్పిటిసి మెట్టు గోవిందరెడ్డి**



వైయస్ఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**చెన్నేకొత్తపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

ప్రజల, హృదయాలలో నిలిచిన మరువలేని మహానేత, వైయస్ రాజశేఖర్ రెడ్డి అని చెన్నేకొత్తపల్లి జడ్పిటిసి మెట్టు గోవిందరెడ్డి అన్నారు, మంగళవారం, మండల కేంద్రమైన, చెన్నేకొత్తపల్లిలో ఎంపీపీ, మజ్జిగ అంజలి, జడ్పిటిసి మైలారం గోవిందరెడ్డి, మండల కన్వీనర్, డోల రామచంద్రారెడ్డి, న్యామద్దల రామకృష్ణారెడ్డి, మండల నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో వైయస్సార్ 16వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ముందుగా వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి వైయస్సార్ అమర్ రహే అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వైఎస్ఆర్ చేపట్టిన అనేక అభివృద్ధి, సంక్షేమం, పథకాలు, ఎంతో మంది నిరుపేదలకు లబ్ధి చేకూరిందని అన్నారు. ఉచిత విద్య, ఉచిత వైద్యం ప్రవేశపెట్టిన గొప్ప నాయకుడని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల నాయకులు, సత్యనారాయణ రెడ్డి, ప్యాధిండి నరసింహారెడ్డి, ఎస్.టి.డి శ్రీనివాసరెడ్డి, కృష్ణమూర్తి, గోపాల్ రెడ్డి, సుబ్బిరెడ్డి, వెంకటేష్, నాగేష్, రాము, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు



వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**లేపాక్షి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన లేపాక్షిలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. వైకాపా మండల కన్వీనర్ సయ్యద్‌నిస్సార్‌అహ్మద్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కన్వీనర్ నిస్సార్‌అహ్మద్, మండల ఉపాధ్యక్షులు అంజన్‌రెడ్డి, తదితరులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో అనంతమైన అభివృద్ధి సాధించిందన్నారు. రైతుల సంక్షేమం కోసం రిజర్వాయర్లు నిర్మించి సాగునీటికి తాగునీటికి సమస్య లేకుండా చేశారన్నారు. అనేక సంక్షేమ పథకాల అమలు చేయడంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి సాటి ఎవరూ రారన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించింది వైఎస్ఆర్ అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్‌గౌడ్, కో ఆప్షన్ బషీర్, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, హనూక్, మైదుగోళం రామాంజి, బైరాపురం రవీందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు మల్లన్న, లేపాక్షి నారాయణస్వామి, నాయనపల్లి లక్ష్మినారాయణరెడ్డి, మావి ఎంపిటిసి చలపతి, ఈడిగ శ్రీనివాసులు, బోర్ల అంజనరెడ్డి, శ్యాంప్రసాద్‌రెడ్డి, మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న జనసేన నాయకులు

**రామగిరి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జనసేన మండల కన్వీనర్ నారాయణ, ఎంపిటిసి సంపత్‌కుమార్‌తోపాటు అభిమానులు కలిసి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. పేరూరు, పిచ్చిరెడ్డి కొట్టాల, కొత్తగేరి(ఎగువపల్లి), కుంటిమద్ది, రామగిరి తదితర గ్రామాలలో అభిమానులు కేక్ కట్ చేసి ఈ వేడుకలు జరుపుకున్నారు. పేరూరులో కొల్హాపురమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. అంతేకాకుండా పేరూరులో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో సన్మానించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం టిడిపితో కలిసి నడుస్తున్నామన్న పవన్‌కళ్యాణ్‌కు అందరు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వడ్డి సుబ్బు, వడ్డి రాజ, శ్రీనివాసులు, దండోరా శ్రీరాములు, ఇనాయతుల్లా, కోడిరామ్మూర్తి, వడ్డి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మాజీ సెక్రెటరీ ప్రసాద్ రావు కన్నుమూత

**పుట్టపర్తి రూరల్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



జిఎస్ఆర్‌సిబి ప్రసాద్ రావు ఫైల్ ఫోటో

శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ చీఫ్ సెక్రటరీగా పనిచేసిన, మాజీ ఐఎఎస్ అధికారి జి ఎస్ ఆర్ సి వి ప్రసాద్ రావు కన్నుమూశారు. సోమవారం సాయంత్రం తీవ్ర అనారోగ్యంతో మృతి చెందాడు. జి ఎస్ ఆర్ సి వి ప్రసాద్ రావు పూర్తి పేరు గుర్రం సీతారామచంద్ర వరప్రసాద రావు. ఈయన పశ్చిమ గోదావరి జిల్లాలోని మారుమూల గ్రామంలో జన్మించాడు. ప్రసాద్ రావు విద్యాభ్యాసం విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీలో అభ్యసించాడు. మొట్టమొదటిగా రంగరాయ మెడికల్ కాలేజీలో ఫార్మ విభాగపు హెచ్ఓడిగా పనిచేశారు. 1968 లో తిరుపతిలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో ఫార్మా విభాగపు హెచ్ఓడిగా పనిచేశారు. 1979 నుండి 76 వరకు విశాఖపట్నం గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ఫార్మా డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి గా పనిచేశారు. 1976లో ఐఏఎస్ పూర్తి చేసి ఆముదాలవలస లోని షుగర్ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ గా సేవలందించారు. 1980లో ఏపీఐఐసీ (ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్) డైరెక్టర్ గా పని చేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చీఫ్ సెక్రటరీగా విశిష్ట సేవలు అందించారు. 1984లో ఆంధ్రప్రదేశ్ డ్రగ్ కంట్రోలర్ గా ఏడు సంవత్సరాల పాటు పనిచేశారు. వివిధ ప్రభుత్వ శాఖలలో విశిష్ట సేవలు అందించి 1999లో పదవి విరమణ పొందారు. మొట్టమొదటిగా పుట్టపర్తికి జి ఎస్ ఆర్ సి వి ప్రసాద్ రావు సతీమణి సత్యసాయిబాబా భక్తురాలు కావడంతో 1968లో మొట్టమొదటిసారిగా సత్య సాయి బాబా దర్శనార్థం పుట్టపర్తికి వచ్చారు. 1976లో తన ఇంటిలో సత్య సాయి బాబా నామ సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి చిత్రపటంలో జరిగిన అద్భుతమైన లీలను ప్రత్యక్షంగా దర్శించడంతో సత్య సాయి ని దైవ స్వరూపంగా భావించి అప్పటినుండి సత్యసాయి దర్శనార్థం పుట్టపర్తికి విచ్చేసేవారు. ఉద్యోగ పదవీ విరమణ అనంతరం సత్యసాయి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 2009 నుండి 2011 వరకు సత్యసాయి మెడికల్ ట్రస్ట్ సెక్రటరీగా సేవలందించారు. 2011 నుండి 2022 వరకు శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ చీఫ్ సెక్రటరీగా 11 సంవత్సరాల పాటు నిస్వార్థమైన సేవలను అందించారు. 2022 అనంతరం తన శేష జీవితాన్ని ప్రశాంతి నిలయంలో దైవచింతనాలతో కొనసాగిస్తూ, 1 సెప్టెంబర్ 2025 న కన్నుమూశారు. ఈయన అంత్యక్రియలు గురువారం జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొనను ఉన్నట్లు సమాచారం.

# విద్యార్థులకు గుర్తింపు కార్డులు పంపిణీ





విద్యార్థులకు ఐడి కార్డులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**గోరంట్ల సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

మన తలరాత మారాలంటే విద్య తోనే సాధ్యం విద్యార్థులు విద్యార్థి దశలో ఇష్టపడి కష్టపడి బాగా చదివితే జీవితంలో సుఖంగా ఉంటారు బడిలో ఉపాధ్యాయులు చెప్పిన చదువే కాకుండా విద్యార్థులు ఇంటిలో కూడా పుస్తకాలు చదువుకోవడం వల్లనే మంచి ఉత్తీర్ణ సాధించడానికి సాధ్యమవుతుందని హిందూపురం సబ్ ట్రెజరీ ఆఫీసర్ జగదీష్ తెలిపారు. గోరంట్ల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. ఈశ్వర్ ప్రసాద్ అధ్యక్షతన విద్యార్థులకు ఐడి కార్డులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హిందూపురం సబ్ ట్రెజరీ ఆఫీసర్ జగదీష్ హాజరయ్యారు ఆయన సొంత నిధులతో విద్యార్థులకు ఏర్పాటుచేసిన ఐడి కార్డులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఐడి కార్డులు కావాలని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుడు వెంకటేష్ తమ దృష్టికి తీసుకురావడంతో నా వంతుగా విద్యార్థులకు ఐడి కార్డులు అందజేస్తానని తెలపడం జరిగింది. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు కూడా ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఐడి కార్డులు అందజేసిన జగదీష్ ను ప్రధానోపాధ్యాయులు మరియు అధ్యాపక బృందం పాఠశాల విద్యార్థులకు సహాయ సహకారాలు అందించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు.

# జనం గుండెల్లో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జ్ఞాపకాలు

**- సంక్షేమ పథకాల అమలులో విప్లవాత్మకమైన పథకాల అమలు వైసిపి సమన్వయకర్త తలారి రంగయ్య**

**కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



దివంగత నేత డాక్టర్ వైయస్ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా బడుగు బలహీన వర్గాల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వైద్యరంగంలో వినూత్నంగా అమలు చేసిన 108 104 ఆరోగ్యశ్రీ పథకాలు, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, రైతులకు జలయజ్ఞంతో సాగునీటి ప్రాజెక్టులను నిర్మించి దండగన్న వ్యవసాయాన్ని పండుగ చేసిన జనం మెచ్చిన నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కళ్యాణదుర్గం వైఎస్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలారి రంగయ్య పేర్కొన్నారు. మంగళవారం కళ్యాణదుర్గం పట్టణంలోని వైయస్సార్ పార్క్ లో ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిలబత్తి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట ఇస్తే మడమ తిప్పని నేతగా ప్రజలలో ఎంతో నమ్మకాన్ని కలిగించారని అన్నారు. ఆయన చూపిన బాటలోనే తనయుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమానికి అభివృద్ధికి పెద్దపీటవేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దడంలో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైస్సార్సీపీ నాయకులు, కళ్యాణదుర్గం మండల రూరల్ కన్వీనర్ గోళ్ళ సూరి, జిల్లా కోఆర్డినేటర్ ఎర్రంపల్లి కృష్ణమూర్తి, తాలూకా లీగల్ సెల్ అధ్యక్షుడు రామాంజనేయులు, జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి బోరంపల్లి బండి రామిరెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు దొడగట్ట మురళి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాండు, తాలూకా యూత్ లీడర్ చరణ్ మండల బీసీ సెల్ మోహన్ నాయకులు బిక్కి హరి కిరీటి యాదవ్ కోటవీధి దేవా కోటవీధి రాజేష్, వెంకటేశులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తడి చెత్త-పొడిచెత్తపై అవగాహన

**బెలుగుప్ప, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల పరిధిలో అంకంపల్లి గ్రామంలో మంగళవారం జడ్పి సిఇఓ శివశంకర్ అకస్మాత్తుగా స్వచ్ఛతపై ఆ గ్రామంలోని ప్రజలకు అవగాహన కల్పించారు. అదే విధంగా తడి చెత్త-పొడి చెత్తపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తడి చెత్త-పొడిచెత్త వేరు చేయడం వల్ల పంట పొలాలలో ఎరువుగా వాడవచ్చని ఎస్‌డబ్ల్యూఎస్ ఎపి షెడ్‌ను కూడా తనిఖీ నిర్వహించారు. అందులో భాగంగా కాలవ పల్లి, అనిమిరెడ్డి పల్లి గ్రామాల్లో డిఎల్‌డిఓ నాగేశ్వరరావు ఆ గ్రామాన్ని ఈ స్వచ్ఛతపై ఆ గ్రామ ప్రజలతో అవగాహన కార్యక్రమం నిర్వహించి సలహాలు సూచనలు అందజేశారు. ఎంపిడిఓ లక్ష్మినారాయణ, ఈఆర్‌డిఓ శివరంజని, పంచాయితీ కార్యదర్శి వెంకటేషులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహానేత రాజన్నకు ఘన నివాళులు



నివాళులు అర్పిస్తున్న వైసీపీ నాయకులు

**సోమందేపల్లి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

సంక్షేమ శ్రామికుడు,మహానేత వైయస్ఆర్ జనం గుండెల్లో చెరగని సంతకం.రాజన్న అంటే ఒక ఆత్మీయ పలకరింపు...అంతకుమించి ఓ పెద్ద దిక్కు.ఆ మహానేతను తెలుగు రాష్ట్రాల ప్రజలు మరువలేరు.. జనం హితం కోరేవారు జననేత. అలాంటి గొప్పవాళ్లు మంచి పనులతో జనం గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతారు.అలాంటి మహానేత వైయస్ రాజశేఖర రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.జనం గుండెల్లో ఎప్పటికీ చెరగని స్థానం వైయస్ ది.రాజన్నగా ఇప్పటికీ నీరాజనాలు అందుకుంటున్నారు. జనం కష్టసుఖాలను తెలుసుకునేందుకు చేపట్టిన ప్రజాప్రస్థానం పాదయాత్రలో ప్రజలు,రైతుల కష్టాలు చూసి చలించిపోయారు. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడానికి ఎంతో నిజాయతీగా,నిబద్ధతతో కృషి చేసిన వ్యక్తి వైయస్ఆర్.పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం కల అనుకుంటే.ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి వారి కలను నిజం చేశారు. పాదయాత్ర అనంతరం జరిగిన ఎన్నికల్లో విజయం సాధించి 2004 మే నెలలో సీఎంగా బాధ్యతలు చేపట్టిన వైయస్ఆర్.రూ.2కే కిలో బియ్యం,రైతులకు ఉచిత విద్యుత్,108 (అంబులెన్స్ సర్వీసులు) ట్రిపుల్ ఐటీల ఏర్పాటు సహా ఎన్నో ప్రజా ప్రయోజన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.ఇలా తన ప్రజారంజక పాలనతో ప్రత్యేక స్థానం సంపాదించారు. అంతేకాదు ఇప్పటికీ ఆయన తీసుకొచ్చిన పథకాలు ఎన్నో రాష్ట్రాలకు ఆదర్శమయ్యాయి. అమలవుతున్నాయి ఈ సందర్భంగా కొని ఆడారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంగమ్మ వెంకటరత్నం, మండల కన్వీనర్ గజేంద్ర, వైస్ ఎంపీపీ వెంకట్ నారాయణ రెడ్డి, మేజర్ పంచాయతీ సర్పంచ్ గంగాదేవి నరసింహామూర్తి,కంబాలప్ప, ముద్దప కుంట కిష్టప్ప,టౌన్ ఉపాధ్యక్షులు మంజునాథ్, నరసింహమూర్తి, గూడూరు రమేష్, గోవిందరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, మాజీ డీలర్ రవీందర్ రెడ్డి, బాబు, మహేష్ రెడ్డి, రఫిక్, జితేంద్ర రెడ్డి, ఈశ్వరప్ప, నాగప్ప ,సాయిరాంలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్కీంలు వినియోగించుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

**-హాజరైన ఎంపిడిఓ నరేంద్రకుమార్, పరిశ్రమల శాఖ అధికారి సంజీవరాజ్**





అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

**గోరంట్ల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

పట్టణంలోని మండల సమాఖ్య కార్యాలయంలో మంగళవారం పలువురు పారిశ్రామికవేత్తలకు ఉద్యమ్ రిజిస్ట్రేషన్ వర్క్ షాప్ కార్యక్రమాన్ని స్థానిక ఎంపిడిఓ నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిశ్రమల శాఖ అధ్వర్యములో "రాంప్" ప్రోగ్రాంలో భాగంగా పారిశ్రామికవేత్తలను ఒక రోజు "ఉద్యమ్ రిజిస్ట్రేషన్" వర్క్ షాపు మరియు నూతన పరిశ్రమలపై ఆవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఎంపిడిఓ నరేంద్రకుమార్ మాట్లాడుతూ యువత రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సక్రమంగా వినియోగించుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక కుటుంబం ఒక పారిశ్రామిక వేత్త అనే నినాదంతో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా పరిశ్రమల కేంద్రం విస్తరణాధికారి సంజీవరాజ్ కార్యక్రమానికి హాజరైన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఉద్యమ్ రిజిస్ట్రేషన్ యొక్క ప్రాముఖ్యత మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి క్షుణంగా తెలియచేశారు. ప్రతి ఒక్క ఔత్సాహిక పారిశ్రామికవేత్త తప్పనిసరిగా ఉద్యమ్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 115 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, 40 మంది ఉద్యమ్ పారిశ్రామిక వేత్తలు పాల్గొనగా వారితో రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరిశ్రమల విస్తరణాధికారి పి.ఓబులేసు, వెలుగు ఏపిఎం బాబాజీ, మండల అభివృద్ధి కార్యాలయ డిజిటల్ అసిస్టెట్లు, వెలుగు యానిమేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ద్వారా ఆర్డిటికీ చేయూతనివ్వండి

**అమరాపురం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

అమరాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ వాగేష్ కు మరియు వలస పంచాయతీ సర్పంచ్ నాగవేణి జితేంద్రకు అమరాపురం మండలం ఆర్డిటి అభిమాన సంఘం మరియు బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఆర్డిటి సంస్థ కు ఎఫ్ సి ఆర్ ఏ అనుమతి కొరకు గ్రామపంచాయతీ తీర్మానం చేసి కేంద్ర హోంమంత్రికి నివేదిక ఇవ్వాలని బహుజన చైతన్య వేదిక రాయలసీమ కోఆర్డినేటర్ ఏ నారాయణప్ప, ఆర్డిటి అభిమాన సంఘం మరియు బహుజన చైతన్య వేదిక తాలూకా ఉపాధ్యక్షుడు టి శంకర్, బహుజన చైతన్య వేదిక గౌరవాధ్యక్షుడు జేకే మూర్తి, వార్డు మెంబర్ సిద్దేశ్ లు వినతిని సర్పంచులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక మండలాధ్యక్షులు వీరాపురం సురేష్, పేలుబండ ప్రసాద్, కాచికుంట పుట్టరాజు, ఆటో తిప్పయ్య, జోగేంద్ర, మైనార్టీ నాయకులు అన్వర్, ఇషాక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచులు వాగేష్ మరియు జితేంద్ర లు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో నిరుపేదలఅభివృద్ధి చేయడంలో ఎల్లవేళలా ముందుండే ఆర్డిటి సంస్థకు తమ వంతు చేయూతనివ్వడానికి పంచాయతీ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి పంపుతామని తెలిపారు. అభిమాన సంఘం మరియు బహుజన చైతన్య వేదిక నాయకులు మాట్లాడుతూ జిల్లాలో ఆర్డిటి సంస్థ విద్య వైద్య మరియు నిరుపేదలకు ఇండ్లు వికలాంగులకు అనేక రకాల సహాయ సహకారాలు అందిస్తున్నందున కేంద్ర ప్రభుత్వం తక్షణం ఎఫ్ సి ఆర్ ఎ అనుమతి ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు

# రాజశేఖర్ రెడ్డి పేరు చెప్పుకోలేనిదే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మనుగడలేదు:

**గౌని ప్రతాపరెడ్డి**

**రాయదుర్గం సెప్టెంబర్ 02ప్రభాతవార్త**

వైస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి జరుపుకునే అర్హత రాయదుర్గం వైసీపీ నాయకులు లేదని రాయదుర్గం కాంగ్రెస్పార్టీ ఇంచార్జొని ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాయదుర్గం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గౌని ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో వైస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం సమీపాన ఉన్న వైయస్సార్ విగ్రహానికి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. రోడ్డు మరమ్మత్తుల పనుల్లో భాగంగా వైయస్సార్ విగ్రహాన్ని అప్పట్లో తొలగిస్తే ఇప్పటికి వైయస్సార్ విగ్రహం ఓ మూలన పడి ఉండడం బాధాకరమన్నారు. వైయస్సార్ వారసులమని చెప్పుకుంటున్న ఈ నాయకులు కనీసం విగ్రహాన్ని పున ప్రతిష్టించలేని దుస్థితిలో ఉండడం దుర్మార్గమన్నారు. తానే స్వయంగా కొన్ని రోజుల్లోనే వైయస్సార్ విగ్రహాన్ని పున ప్రతిష్టాపన చేసి తీరుతానని ప్రతిజ్ఞ పూనారు. తమ నాయకుడు నాయకత్వంలో రాయదుర్గం ఎంతగానో అభివృద్ధి చెందిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆది నాయకత్వం అండదండలతో పేదరికం నిర్మూలనకు అలుపెరగనిపోరాటం చేసిన ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానాయకుడు డా. వైఎస్ రాజశేఖర రెడ్డిచేసిన సేవలు, చూపిన మార్గం ఎప్పటికీ మాయమయ్యే నీడలు కావన్నారు.

# ఘనంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహిస్తున్న అగ్ర నేతలు.

**గోరంట్ల సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా మంగళవారం గోరంట్ల పట్టణంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో కూటమి నాయకులతో కలిసి భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం 600 మందికి చేయడం జరిగింది. అలాగే కేక్ కటింగ్ చేయడం జరిగింది. జనసేన పార్టీ గోరంట్ల మండలం అధ్యక్షులు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో మండల కూటమినేతలు పాల్గొన్నారు. ఆలయంలో పూజలు... జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన పురస్కరించుకొని గోరంట్ల పట్టణంలోని వినాయక దేవాలయంలో జనసేన పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బస్టాండ్ కూడలిలో జన్మదిన వేడుకలతో పాటు అన్నదాన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఇందులో భాగంగా గోరంట్ల జనసేన మండల అధ్యక్షులు సంతోష్ కుమార్ ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్ ప్రోగ్రామ్ ఇన్ కమిటీ జిల్లా సభ్యుడు పాగుతోట వెంకటేష్, నియోజకవర్గ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నరేష్ వానవోలు సింగల్ విండో డైరెక్టర్ నాగేష్, బూదిలి సింగిల్ విండో డైరెక్టర్ నవీన్, మండల నాయకులు కమలవాండ్లపల్లి రాజు, మహేష్ ,తిరుపాల్, నాగేంద్ర.శ్రీనివాసులు.గాజుల రమేష్ రాజేష్.బాలు. దేవుల చెరువు రమేష్. ఆటో శీనా. రామాంజి. నాగభూషన. హేమంత్. శంకర రెడ్డెప్ప.వసిం. శివకుమార్.మునింద్ర, చౌడేశ్వరి కాలనీ శ్రీరాములు, బాబావలి.సింగిరెడ్డి పల్లి రమేష్. వెంకటేష్. గోవిందప్ప.పవన్. మంజునాథ్. కాలేకుంటపల్లి సురేష్. వీర మహిళల కావేరి, జ్యోతి, శోభ లు పాలు పంచుకున్నారు.

### 600 మందికి అన్నదానం...

పవన్ కళ్యాణ్ జన్మదిన పురస్కరించుకొని గోరంట్ల జనసేన పార్టీ ఆధ్వర్యంలో పట్టణం లోని బస్టాండ్ వద్ద దాదాపు 600 మంది పైగా అన్నదాన కార్యక్రమాలు చేపట్టి తమ నాయకుని పైన ఉన్న అభిమానన్ని చాటుకున్నారు. బర్త్ డే కేక్ కటింగ్... జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేసిన భారీ కేకను కూటమి నాయకుల చేతుల మీదుగా కట్ చేసి సంబరాలు నిర్వహించారు.జనసేన పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ,తెలుగుదేశం నాయకులు మాజీ మండల అధ్యక్షులు సోమశేఖర్. మాజీ ఎంపీపీ విద్యా ధరణి. గౌని వారి పల్లి సింగిల్ విండో అధ్యక్షులు రవి మోహన్, గిరిధర్ గౌడ్, అజంతుల్లా, కక్కల రఘునాథ్ రెడ్డి, వార్డు మెంబర్ లక్ష్మీ నాగరాజు, జయరాం,ఉమా శంకర్. వడిగే పల్లి సర్పంచ్ నరసింహులు. బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి దిగుమతిపై సుంకము తగ్గింపు

**- జీవోను ఉపసంహరించుకోవాలి.రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున.**

**అనంతపురం రూరల్, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త**



రైతు సంఘం జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

రైతాంగ కోర్కెల దినం సంధర్భంగా అనంతపురం రూరల్ మండలం సోములదొడ్డి గ్రామం లో ఏపి రైతుసంఘము అద్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జెండాను జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున ఆవిష్కరించారు. ఈ సందర్భంగారైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర పాలకప్రభుత్వాలు రైతుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని పాలకులు అధికారంలోకి రాకముందు రైతే రాజు రైతు లేనిదే రాజ్యము లేదని గొప్పప్రగల్బాలు పలకడం అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పిన మాటలన్ని ఆవిరి నీటి మూటలుగామారుతున్నాయని అందువలన రైతులు ప్రతిసంవత్సరము అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యల వైపు మల్లుతున్నారని,ప్రతి సంవత్సరం సాగు విస్తీర్ణం కూడా తగ్గిపోతొందని ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యల పైన పూర్తిగా దృష్టి సారించి రైతు డిమాండ్లను తక్షణమే పరిష్కారము చేయాలన్నారు. ప్రత్యామ్మయ విత్తనాలు రైతులకు ఉచితంగా అందించాలి,యూరియా రైతులకు అందుబాటులోఉంచాలి,డా యం.యస్. స్వామినాథన్ కమీషన్ సిఫార్సుల ప్రకారం సమగ్ర పంటల ఉత్పత్తి వ్యయం సి2+50కు మద్దతు ధరల చట్టం అమలుచేయాలి, కేంద్ర ప్రభుత్వంరూపొందించిన విద్యుత్చట్టం 2022ను ఉపసంహరించాలి. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ విద్యుత్ మోటార్లకు, స్మార్ట్ మీటర్లు బిగించే పక్రియను రద్దు చేయాలి.జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన పోలవరంతో సహా రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పూర్తికి అవసరమైన నిధులు విడుదల చేయాలని . ఎన్నికల వాగ్దానంగా ప్రకటించిన ప్రతి రైతుకు 20 వేలు సాగుసాయం తక్షణం అందించాలి.రైతు రుణ విమోచనచట్టం తేవాలి. రైతుల రుణాలన్నింటిని ఒక పర్యాయం మాఫీ చేయాలి, పాడి రైతులకు మద్దతు ధర కల్పించాలి.కౌలు రైతుల రక్షణకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తేవాలి.2013 భూ సేకరణ చట్టంలో రైతు వ్యతిరేక అంశాలను రద్దు చేయాలి.సమగ్ర పంటల భీమా పథకాన్ని సర్వే నెం. యూనిట్ గా అన్ని పంటలకు వర్తింపచేయాలి. భీమా రుసుం ప్రభుత్వాలే భరించాలి. 50 సంవత్సరాలు నిండిన రైతులు, గ్రామీణ పేదలకు నెలకు 10 వేలు పెన్షన్ ఇవ్వాలి.అటవీ హక్కుల చట్టం 2006ను కఠినంగా అమలు చేయాలి. సహజవనరుల దోపిడీని అరికట్టాలి.నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల అమ్మే వ్యాపారులపై కఠిన చర్యలుచేపట్టేలాచట్టంరూపొందించాలని అంధ్రప్రదేశ్ రైతుసంఘము తరపున డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎం రమేష్ జి శ్రీకాంత్ జి నరేష్ జి దుర్గాప్రసాద్ రెడ్డప్ప నరసింహులు రాము లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ అయిన ఆరోగ్య సిబ్బందికి ఘన సన్మానం

**బ్రహ్మ సముద్రం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

బ్రహ్మసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుదీర్ఘ కాలం పాటు వైద్య సేవలు అందించి వివిధ పీ హెచ్ సీ లకు బదిలీపై వెళ్లిన వారికి వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన మారుమూల ప్రాంతమైన బ్రహ్మసముద్రం మండలంలో వైద్య సేవలు అందించడం గొప్ప విషయమని కొనియాడారు. బదిలీ అయిన వారిలో బీహెచ్ఎన్ మేరీ స్టాఫ్ నర్స్ లు భువనేశ్వరి జయలక్ష్మి హెల్త్ అసిస్టెంట్లు రామ గోవిందరాజులు రామాంజనేయులు ఏఎన్ఎం లో వరలక్ష్మి నిర్మల సుధా పద్మ సంగీత నాగలక్ష్మి నాగమణి లకు ఆత్మీయ జ్ఞాపికలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# గుండెపోటుతో మాజీ సర్పంచు మృతి

**లేపాక్షి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

కొండూరు మాజీ సర్పంచు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీరాములు మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేశారని పలువురు టిడిపి నాయకులు పేర్కొన్నారు. శ్రీరాములు మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని మండల టిడిపి కన్వీనర్ అభిలాష్, కోఆర్డినేటర్ జయప్ప, మాజీ ఎంపిపి ఆనంద్, తదితరులు పేర్కొన్నారు.

